జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



## భద్రాద్రి కొత్తగూడెం

బుధవారం | 25 | డిసెంబర్ | 2024 ◆ పేజీలు : 7

## ట్రైబల్ మ్యూజియంలో కళాఖండాలు భక్తులు, పర్యాటలకు విస్తరింపచేయాలి.

–కలెక్టర్ జితేష్ వి పాటిల్



*భద్రాచలం, డిసెంబర్ 24 (ప్రజాజ్యోతి):*

ఇతర రాష్ట్రాల నుంచి ముక్కోటికి భద్రాచలం వచ్చే భక్తులు, టూరిస్టులకు ట్రైబల్ మ్యూజియంలో కళాఖండాలు తెలిసేలా, గిరిజన ఆచార సాంప్రదాయాలు ఉట్టిపడేలా ఏర్పాట్లు ఉండాలని కలెక్టర్ జితేష్‌వి పాటిల్ అన్నారు. మంగళవారం ఐటీడీఏ

మిగతా 2లో...



- ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు స్పందన కరువు?
- మొక్కుబడిగా నిర్వహణ?
- ఆసక్తి చూపని ప్రజలు, కార్మిక కుటుంబాలు
- ప్రచార లోపమా.
- అధికారుల అలసత్వమా..?
- అలరించని వేడుకలు!
- నిరాశతో వెనుతిరిగిన జనం

## చిన్నబుచ్చుకున్న... సిరులతల్లి

2లో..

సింగరేణి పుట్టినిల్లయిన ఇల్లందు ఏరియాలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు స్పందన కరువైందనే చెప్పొచ్చు. దీంతో సిరుల తల్లి చిన్న బుచ్చుకుందనేది అర్థమైంది. ఎంతో అట్టహాసంగా చేసిన ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఏదో నిర్వహించామా... పూర్తిచేసే మా అన్న చందంగా ఉందని పలువురు కార్మిక కుటుంబాలు, పట్టణ ప్రజలు చర్చించుకోవడం చర్చనీయాంశంగా మారిందని గుసగుసలాడుకుంటున్నారు.

◆ ఇల్లందు, ప్రజాజ్యోతి

## ముక్కోటికి వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగనీయొద్దు

–ముక్కోటి ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్



*భద్రాచలం, డిసెంబర్ 24 (ప్రజాజ్యోతి):*

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో నిర్వహించ తలపెట్టిన ముక్కోటి వైకుంఠ ఏకాదశి ఉత్సవాల్లో భాగంగా వైకుంఠ ద్వారదర్శనం, తెప్పోత్సవం వీక్షించేందుకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగనీయొద్దని, అన్ని సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. భద్రాచలం లో మంగళవారం ముక్కోటి ఏకాదశి ఉత్సవ ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ముక్కోటి వైకుంఠ ద్వారదర్శనం వీక్షించేందుకు వచ్చే ప్రముఖులు, వీఐపీ, వీవీఐపీలు, భక్తులందరికీ కనబడేలా ఏర్పాట్లు చేయాలన్నారు. వైకుంఠ ద్వారదర్శనం అనంతరం స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు వెళతారని ఆ సమయంలో తొక్కిసలాట జరగకుండా రెవెన్యూ, పోలీసుశాఖలు పకడ్బంధీగా బందోబస్తు చేయాలన్నారు. అనంతరం తెప్పోత్సవం జరిగే ప్రదేశాలను పరిశీలించి ఈ ఏడాది ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే భక్తులకు జిల్లాలోని పర్యాటక ప్రదేశాలు, ఆదివాసీ గిరిజనులకు సంబంధించి కల్చర్, వంటకాలు, సంస్కృతి, సాంప్రదాయాలు తెలియచేసేలా ప్రత్యేకంగా

మిగతా 2లో...

## ప్రభుత్వం అన్నివర్గాలకు ప్రజలకు అండగా ఉంటుంది

ప్రతి పేదవాని ముఖంలో సంతోషం కోసం పనిచేస్తా....

అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ

*ములకలపల్లి, డిసెంబర్ 24, ప్రజాజ్యోతి:*




తెలంగాణలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం హిందూ, ముస్లిం, క్రిష్టియన్ అనే భేదం లేకుండా అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉంటుందని అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అన్నారు. మంగళవారం మండల కేంద్రలోని రైతు వేదికలో తెలంగాణ ప్రభుత్వం ఏర్పటు చేసిన క్రిస్మస్ వేడుకలకు ఆయన ముఖ్య అతిధిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సెక్యులర్ పార్టీ అని అన్ని మతాలు, కులాలను గౌరవిస్తుందన్నారు. ప్రతి పేదవాని

మిగతా 2లో...

## పెనగడప గ్రామంలో పర్యటించిన సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్

*కొత్తగూడెం సింగరేణి / డిసెంబర్ 24, (ప్రజాజ్యోతి):*



కొత్తగూడెం ఏరియాలోని పెనగడప గ్రామమును సింగరేణి ప్రభావిత గ్రామంలో గుర్తించి రెమిడీయేషన్ ప్లాన్ అండ్ నేచురల్ కమ్యూనిటీ రిసోర్స్ అగ్మెంటేషన్ ప్లాన్ (ఆర్ పి & ఎన్ సి ఆర్ఎపి), సిఎస్ఆర్ ఫండ్స్ తో వివిధ అభివృద్ధి పనులు చేపట్టడం జరిగింది. మంగళవారం చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరాం, ఐఆర్ఎస్ పెనగడప గ్రామం నందు పర్యటించి సింగరేణి సంస్థ ద్వారా జరిగిన, జరుగుతున్నటువంటి అభివృద్ధి పనులను (ప్రభుత్వ పాఠశాల సివిల్ మరమ్మత్తు పనులు, ఫర్నిచర్, సిసి రోడ్లు, రోడ్డు సైడ్ కాలువలు, రహదారుల వెంబడి సోలార్ లైట్లు, ఆర్.ఓ వాటర్ ప్లాంట్స్, చెత్త తీసుకొనుటకు వాహనాలను, వివిధ హరితహారం ద్వారా మొక్కలు నాటిన పనులు) సంబంధిత అధికారులతో వెళ్లి సమీక్షించారు. అనంతరం అభివృద్ధి పనుల గురించి ఆ ప్రాంత ప్రజలను

మిగతా 2లో...

# చిన్నబుచ్చుకున్న సిరుల తల్లి

**ఇల్లందు, డిసెంబర్ 24, ప్రజాజ్యోతి:**

సింగరేణి పుట్టినిల్లయిన ఇల్లందు ఏరియాలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు స్పందన కరువైందనే చెప్పొచ్చు. దింతో సిరుల తల్లి చిన్నబుచ్చుకుందనేది అర్థమైంది. ఎంతో అట్టహాసంగా చేసిన ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఏదో నిర్వహించామా... పూర్తిచేసే మా అన్న చందంగా ఉందని పలువురు కార్మిక కుటుంబాలు, పట్టణ ప్రజలు చర్చించుకోవడం చర్చనీయాంశంగా మారిందని గుసగుసలాడుకుంటున్నారు. 1886 సంవత్సరంలో ఇల్లందులో బొగ్గును కనుగొన్నారు. అయినా కానీ ఇల్లందు ఏరియాలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు తూతుమంత్రంగా నిర్వహించడం పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో సింగరేణి పురిటి గడ్డపై నిర్వహించడంతో ఇటు ఇల్లందు ప్రజలు, కార్మిక కుటుంబాలు ఆసక్తి చూపకుండా వచ్చామా... వెళ్ళామా అనేలా ఉన్నట్లు తెలుస్తుంది.. అంతేకాకుండా ప్రతి ఏడాది సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకల కోసం కార్మిక వాడలతో పాటు ఇల్లందులో విస్తృతంగా ప్రచారం నిర్వహించడం జరుగుతుంది. కానీ ఈ ఏడాది మాత్రం ఎదో లేదు అనకుండా ఒక్క రోజు మాత్రమే ఆటో ప్రచారం నిర్వహించినట్లు సమాచారం. ముఖ్యంగా ప్రచారం లేకపోవడం వల్లనే ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు జనం రాలేదనే ఆపవాదు లేకపోలేదు. ప్రచారానికి తోడుగా అధికారుల నిర్లక్ష్యం వల్లనే ఇల్లందు ఏరియాలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు స్పందన లేదని పలువురు చర్చించుకుంటున్నారు. అంతేకాకుండా కేవలం భక్తి, జానపద నృత్యాలతో మమ అనిపించుకోవడం, సినిమా పాటలకు డ్యాన్స్ లు లేకపోవడంతో యువత, ప్రజలు కొంత నిరుత్సాహంగా ఉన్నట్టు సమాచారం. ఇలా మొక్కుబడిగా సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ఆశించిన మేర నిర్వహించకపోవడంతో అన్ని వర్గాల ప్రజలు నిరాశతో వెనుతిరిగినట్లు కండ్లకు కనిపించింది.

**నిర్వహణ లోపం అధికారుల అలసత్వం..**

ఇల్లందు ఏరియాలో జరిగిన సింగరేణి వేడుకల్లో నిర్వహణ లోపం అధికారులతో అలసత్వ కనిపిస్తుంది. వేడుకలకు ముందు నిర్వహించి క్రీడలను మొదలుకొని సింగరేణి దినోత్సవం ముగింపు వేడుకల వరకు జరిగిన ప్రతి కార్యక్రమం మొక్కుబడిగానే జరిగింది. కార్మికుల అంచనాలకు అనుగుణంగా నిర్వహణ కార్యక్రమాలు లేకపోవడంతో తీవ్ర నిరాశకు గురయ్యారు. అధికారులు పూర్తిగా రసం వహించడం సమయానుగుణంగా కార్యక్రమాన్ని ప్రారంభించకపోవడం మూలాన సహనాన్ని గురయ్యారు. ఏది ఏమైనా సిరుల తల్లి సింగరేణిలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఇల్లందులో అన్ని వర్గాల ప్రజలు పూర్తిస్థాయిలో ఆనందం పొందలేదనేది వాస్తవం.

## పెనగడప గ్రామంలో పర్యటించిన సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్

(మొదటి పేజీ తరువాయి...)

అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ సిఎస్ఆర్ నిధులతో ప్రాజెక్టు ప్రభావిత గ్రామాలను అభివృద్ధి పరచడంలో ఎప్పుడు ముందుంటుందని అలాగే పర్యావరణాన్ని పరిరక్షించడం కూడా ముఖ్య బాధ్యతగా భావించి వివిధ రకాల మొక్కలను, ప్లాంటేషన్ కార్యక్రమాలను నిర్వహిస్తుందని అన్నారు. తదుపరి పెనగడపలోని పార్క్ ను సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ఇతర ప్రజా ప్రతినిధులు సింగరేణి అందిస్తున్న సేవలను గూర్చి అడిగి తెలుసుకున్నారు. అందుకు వారు సింగరేణి సంస్థ అందిస్తున్న సేవలకు సంతృప్తి చెందుతున్నామని తెలియజేశారు. తదుపరి పెనగడప గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల నందు మొక్కలు నాటుతూ స్థానికులను, సింగరేణి అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడం తమ బాధ్యతగా భావించి ప్రతి ఒక్కరు మొక్కలు నాటుతూ పర్యావరణాన్ని పరిరక్షించాలని, కనీసం ఇంటికి మూడు చెట్లు పెంచి వాటిని పరిరక్షించాలని, పర్యావరణాన్ని రక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యతని మరొకసారి ఈ సందర్భంగా తెలియజేశారు. అనంతరం గ్రామస్తులు వారికి అవసరమైన వసతులు అయిన కమ్యూనిటీ హాల్, చెరువల పూడికలు తీయించడం, వెదురు ప్లాంటేషన్, లైబ్రరీ ఏర్పాటు, చెక్ డ్యామ్ నిర్మించడం, వైకుంఠధామం లో బోర్ వెల్స్ నిర్మించడం, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం వంటి వసతులను గౌరవనీయులైన చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ గారికి తెలియజేయడం జరిగింది అందుకు వారు సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ (ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్), డైరెక్టర్ (పా) జి.వెంకటేశ్వర్ రెడ్డి, జిఎం (సిడిఎన్) ఎస్.కే. సుభాని, కొత్తగూడెం ఏరియా జిఎం ఎం. షాలేం రాజు, జిఎం (ఎఫ్&ఎ) ఎం. సుబ్బారావు, కొత్తగూడెం ఏరియా ఏఐటీయూసీ వైస్ ప్రెసిడెంట్ కే.రాములు, ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, ఎస్ఓ టు జిఎం జీవీ కోటిరెడ్డి, ఎజిఎం (సివిల్) సిహెచ్. రామకృష్ణ, డిజిఎం (పర్సనల్) బి. శివ కేశవరావు, ప్రాజెక్ట్ ఆఫీసర్ జీకే ఓసి ఎం.శ్రీ రమేష్, ఎస్ఓఎం ఎన్విరానేమెంట్ తోట.సత్యనారాయణ, మేనేజర్ జికేఓసి ఎం.రామచంద్ర మురళి, జీకే ఓసి ఎన్విరానేమెంట్ ఆఫీసర్ వి.మధుకర్, ఐటీ మేనేజర్ కే.శేషశ్రీ, సీనియర్ ఎస్టేట్స్ ఆఫీసర్ బి.తౌరియా పెనగడప గ్రామ పంచాయతీ రాజ్ కార్యదర్శి ధరావత్ హనుమంతు, స్కూల్ హెడ్ మాస్టర్ చంద్రశేఖర్, అంబేద్కర్ నగర్ మాజీ సర్పంచ్ జగదాంబ, ఉప సర్పంచ్ సంతోష్, కొత్తగూడెం ఏరియాలోని అధికారులు, యూనియన్ ప్రతినిధులు, ఉద్యోగులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రభుత్వం అన్నివర్గాలకు ప్రజలకు అండగా ఉంటుంది




(మొదటి పేజీ తరువాయి...)

సంతోషం కోసం పనిచేస్తానని, పేదవాడికి సేవ చేయాలని గత తొమ్మిది సంవత్సరాలుగా ప్రజల్లో ఉంటూ ప్రతి పేదవాడికి వైద్య సేవలు అందే విధంగా కృషి చేస్తున్నాని అన్నారు. అందరి దివేనలతో ప్రజలకు మరింత సేవ చేసే భాగ్యం లభించిందన్నారు. మరో నాలుగేళ్లు ఇలాగే ప్రజల మన్ననలు పొందే విధంగా అశ్వీరదించాలని కోరారు. అనంతరం తెలంగాణ ప్రభుత్వం క్రిస్మస్ సందర్భంగా క్రైస్తవులకు ఇచ్చిన రూ 36 వేల రూపాయల నగదును పాస్టర్లకు అందజేశారు. క్రైస్తవులతో కలసి కేక్ కట్ చేసి సెమీ క్రిస్మస్ వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా అందరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పాస్టర్స్ పెలోషిప్ ఆధ్వర్యంలో మండలంలో క్రైస్తవులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఎమ్మెల్యే కు వినతి పత్రాన్ని అందజేశారు. కాంగ్రెస్ పార్టీ క్రైస్తవులకు అండగా ఉంటుందని ఎమ్మెల్యే జారే వారికి భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా పాస్టర్స్ పెలో షిప్ ఆధ్వర్యంలో శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహశీల్దార్ పుల్లారావు, ఎంపిడిఓ రేవతి, ఏవో అరుణ్ బాబు, ఆర్ ఐలు భద్రు, సత్యవతి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తాండ్ర ప్రభాకరరావు, మాజీ జెడ్పిటిసి బత్తుల అంజి, అశ్వారావుపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుంపుల రవితేజ, నాయకులు కారం సుదీర్, గాదె తిరుపతి రెడ్డి, నాగళ్ల వెంకటేశ్వరరావు, శనగపాటి రవి, మడకం శ్రీను, గుంటూరు సాయిరాం, సురభి రాజేష్, మడకం నరసింహారావు, పాలకుర్తి సుమిత్, వెలకం వెంకటేష్, దుగ్గి సంపత్ కుమార్, మాజీ ఎంపిటిసిలు సున్నం సునీత, తాటి తులసి, వివిధ గ్రామాలలోని చర్చిల ఫాస్టర్లు, క్రైస్తవులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## ముక్కోటికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగనీయొద్దు



(మొదటి పేజీ తరువాయి...)

స్టాల్స్, కల్చర్ కు సంబంధించి స్టేజీ ఏర్పాటు చేసి ఈనెల 31 నుంచి గిరిజనుల కళా ప్రదర్శనలు ప్రదర్శించేలా చర్యలు చేపట్టాలని ఐటీడీఏ అధికారులను ఆదేశించారు. భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు బారికేడ్లు ఏర్పాటు చేయాలని ఆర్డబ్ల్యుఎస్, ఇరిగేషన్ శాఖ అధికారులను ఆదేశించారు. గోదావరి కరకట్ట ప్రదేశంలో ఏర్పాటు చేసే ప్రత్యేక స్టాల్స్ లో ఆదివాసీ కళలకు సంబంధించి క్రాఫ్ట్స్, ఆదివాసీ వంటకాలు ప్రతిరోజూ ఆదివాసీలకు సంబంధించిన ట్రైబల్ కల్చర్ కార్యక్రమాలు వివిధ పాఠశాలల విద్యార్థులచే చేయించడం జరుగుతుందని, ఆదివాసీ గిరిజనుల సంస్కృతి, సాంప్రదాయాలు ప్రపంచమంతటా వ్యాప్తిచెందడానికి కృషిచేస్తున్నట్లు తెలిపారు. గోదావరి పరిసరాల్లో ఖాళీగా ఉన్న ప్రదేశాల్లో ట్రైబల్ గ్రామాల్లోని పాతకాలపు గుడిసెలు తాత్కాలికంగా ఏర్పాటు చేసి టూరిస్టులకు సౌకర్యంగా ఉండేలా వసతిసౌకర్యాలు కల్పించాలని, ఆదివాసీ వంటకాలు రుచిచూసేలా ఏర్పాట్లు చేయాలన్నారు. భక్తులు నదిలోకి వెళ్లకుండా జాగ్రత్తలు చేపట్టాలని అధికారులకు సూచించారు. వికారాబాద్ జిల్లా జీవన్పేట నుంచి భద్రాచలం విహారయాత్రకు వచ్చిన విద్యార్థులతో ముక్కోటి ఏర్పాట్ల పరిశీలనకు వచ్చిన కలెక్టర్ కాసేపు ముచ్చటించారు. భద్రాద్రిలో రామయ్య దర్శనంతో పాటు పర్ణశాలలో సీతమ్మ నార చీరెల ప్రదేశాలు, పాపికొండల విహారయాత్ర అనుభూతిని వారిని అడిగి తెలుసుకున్నారు. ఆదివాసీ సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు, కల్చర్ కు సంబంధించి కళాఖండాలు పర్యాటక దర్శనీయ స్థలాలు ఎన్నో ఈ జిల్లాలో ఉన్నాయని వారికి వివరించారు. విద్యార్థులు ఇక్కడ దర్శనీయ స్థలాలు సందర్శించి ఆదివాసీల కల్చర్ను తల్లిదండ్రులతో వచ్చి వీక్షించాలని వారికి గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో దామోదరరావు, ఆలయ ఈవో రమాదేవి, తహశీల్దార్ శ్రీనివాసరావు, ఇరిగేషన్ డీఈ వెంకటేశ్వరరావు, పంచాయతీ ఈవో శ్రీనివాస్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ట్రైబల్ మ్యూజియంలో కళాఖండాలు భక్తులు, పర్యాటలలకు విస్తరింపచేయాలి.

(మొదటి పేజీ తరువాయి...)

ప్రాంగణంలోని ట్రైబల్ మ్యూజియంను ఆయన సందర్శించి మాట్లాడారు. ఖాళీగా ఉన్న భవనాలు వెదురు క్రాఫ్ట్ కు సంబంధించి వస్తువులు అమ్మకాలు జరుపుకోవడానికి ఏర్పాట్లు చేయాలని, మ్యూజియం ప్రాంగణంలో నిర్మాణం చేపట్టే పాతకాలపు ఇండ్లలో భక్తులు సేదతీరి ఆదివాసీ వంటకాలు సేవించేలా వెదురుతో తయారుచేసిన సోఫాలు, కుర్చీలు అమర్చాలన్నారు. ప్రతి స్టాల్లో ట్రైబల్ కు సంబంధించి ప్రోడక్ట్స్ మాత్రమే ఉండాలని, పాతకాలం గిరిజనులు సేంద్రీయ ఎరువులతో పండించిన పంటలకు సంబంధించి తృణధాన్యాలు, ఔషధగుణాలు కలిగిన పదార్థాలు స్టాల్స్ ఏర్పాటు చేయిస్తున్నామని, భక్తులు, టూరిస్టులు నేరుగా వచ్చి ఆదివాసీ గిరిజనులకు సంబంధించి క్రాఫ్ట్స్ కొనుగోలు చేసి మ్యూజియంను సందర్శించి బొజ్జిగుప్ప, నారాయణరావుపేట గ్రామాలను సందర్శించి రాత్రి అక్కడ





బసచేసి ట్రైబల్ కల్చర్ వీక్షించేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు దేవస్థానం, కరకట్ట ప్రదేశం నుంచి ఐటీడీఏ ట్రైబల్ మ్యూజియం, బొజ్జిగుప్ప గ్రామాలకు భక్తులు వెళ్లేలా సూచిక బోర్డులు ఏర్పాటు చేస్తున్నామని, జనవరి 2 నుంచి భక్తులకు ఆదివాసీలకు సంబంధించి కల్చర్ అందుబాటులోకి తీసుకు వచ్చి అందరూ వీక్షించేలా చర్యలు తీసుకుంటామన్నారు. మ్యూజియం సర్వాంగసుందరంగా తీర్చిదిద్దేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయని, వీటిని త్వరితగతిన పూర్తిచేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో దామోదరరావు, ఐటీడీఏ ఏదో సున్నం రాంబాబు, ఏసీఎంవో రమణయ్య, ఏటీడీవో అశోక కుమార్, తహశీల్దార్ శ్రీనివాస్, డీఎస్ ప్రభాకరరావు, మేనేజర్ ఆదినారాయణ, జేడీఎం హరికృష్ణ, ఈవో పంచాయతీ శ్రీనివాస్, మ్యూజియం ఇన్చార్జ్ వీరాస్వామి, ఐకేపీ ఏపీఎంలు జగదీష్, కిషోర్లు పాల్గొన్నారు.

# కేజీబివి టిచర్ల సమస్యలు పరిష్కరించి టిచర్లను విధుల్లోకి తీసుకు రావాలి

### టీచర్ల కోసం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కేజీబీవీ ముందు విద్యార్థినీల ఆందోళన

### తరగతి గదుల్లో టిచర్ల లేక క్లాసులు జరగకపోవడంతో విద్యార్థులు ఆందోళన.

### ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బయ్య అభిమన్యు డిమాండ్



**టేకులపల్లి, డిసెంబర్ 24,ప్రజాజ్యోతి :**

కస్తూర్బా గాంధీ హాస్టల్లో పని చేస్తున్న టీచర్ల సమస్యలు పరిష్కరించి వారు వెంటనే వీదులలోకి తీసుకురావాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బయ్య అభిమన్యు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టేకులపల్లిమండలకేంద్రంలోని కేజీబీవీలో టీచర్లు లేరని విద్యార్థులను ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళనకు దిగారు. వారుమాట్లాడుతూ...కేజీబీవీలో టీచర్లు ధర్నా చేస్తుండడంతో కేజీబివి లో విద్యాను బోధించేవారు కరువయ్యారని వారు ఆరోపించారు. చదువుకునే విద్యార్థులకు పాఠాలు చెప్పడానికి టీచర్ లేకుండా పోతున్నారన్నారు. కేజీబీవీ లో పనిచేసే డైలీ వైజ్ వర్కర్లు సమ్మెలో ఉండటంతో విద్యార్థులకు భోజనం సరిగా లేక విద్యార్థినీలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. గత 14 రోజులుగా విద్యార్థులకు క్లాసులు జరగడం లేదన్నారు. 10వ తరగతి, ఇంటర్ చదివే విద్యార్థులకు క్లాసులు జరగక, సిలబస్ కంప్లీట్ అవ్వక పరీక్షలు దగ్గరకు వస్తున్నాకొద్దీ విద్యార్థులకు టీచర్స్ లేక క్లాసులు జరగక ఇబ్బందులు పడుతున్నారన్నారు అని వారు ఆరోపించారు.దీనిపై రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం గానీ, దేశంలో అధికారంలో ఉన్న కేంద్ర ప్రభుత్వం గానీ, ప్రతిపక్ష పార్టీలు గానీ కనీసం స్పందించక పోవడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి టీచర్ల న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించి విద్యార్థులకు క్లాసులు జరిగేలా చూడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ టేకులపల్లి నాయకులు బాదావత్ ఉదయ్.సింధు మౌనిక సుధ ప్రవల్లిక మధు కల్యాణి ,విద్యార్థినీలు విద్యార్థుల పాల్గొన్నారు.

# ఈనెల 26న హైదరాబాదులో టిపిటిఎఫ్ ధర్నా

### ఎస్ఎస్ఏ ఉద్యోగుల , టిడబ్ల్యూ సిఆర్టిల సమ్మెను విరమింప చేయాలి

### జిల్లా అడిషనల్ కలెక్టర్ కు టిపిటిఎఫ్ ఆధ్వర్యంలో మెమోరాండం సమర్పణ



**టేకులపల్లి, డిసెంబర్24, ప్రజాజ్యోతి:**

టిపిటిఎఫ్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 26వ తేదీన హైదరాబాద్ లోని ఇందిరాపార్క్ వద్ద ధర్నా చౌక్ లో ధర్నా కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. ఈసందర్భంగా జిల్లా అధ్యక్షులు గుగులోత్ హరిలాల్ నాయక్,ఉపాధ్యాయ దర్శిని సంపాదక వర్గ సభ్యులు ఎం.రామాచారి,జిల్లా కార్యదర్శి,బి.రమేష్ జిల్లా కలెక్టరేట్ దగ్గర లోని ధర్నా చౌక్ లో నిర్వహిస్తున్న సమ్మె శిబిరాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగుల సంఘం రాష్ట్రనాయకత్వాన్ని , గిరిజన సంక్షేమ శాఖ సిఆర్టిల సంఘం రాష్ట్రనాయకత్వాన్ని వెంటనే చర్చలకు పిలిచి వారి న్యాయమైన డిమాండ్లు పరిష్కరించి సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగులు , గిరిజన సంక్షేమ శాఖలోని సిఆర్టిలు గత 17 రోజులుగా చేస్తున్న సమ్మెను విరమింప చేయాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్(టిపిటిఎఫ్) రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా జిల్లా అడిషనల్ కలెక్టర్ డి.వేణుగోపాల్ కు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మెమోరాండం ఇవ్వడం జరిగింది.గత 20 సంవత్సరాలుగా సమగ్ర శిక్షా ఉద్యోగులు, గిరిజన సంక్షేమ శాఖ సిఆర్టిలు శ్రమదోపిడికి వెట్టిచాకిరికి గురవుతున్నారని,వారి యొక్క న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించి వారు చేస్తున్న నిరవధిక సమ్మెను విరమింపజేసి పదవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలు దగ్గర పడుతున్న సమయంలో కేజీబీవీ, ఆశ్రమ పాఠశాలలలో చదువుతున్న పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు విద్యాపరంగా నష్టం జరగకుండా చూడాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.కేజీబీవీ, ఐటీడీఏ సిఆర్టిలను రెగ్యులరైజ్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని, పిఆర్సి 2020 ప్రకారం మినిమం టైం స్కేల్ ఇవ్వాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని,ప్రతినెల ఒకటవ తేదీన జీతాలు చెల్లించాలని, పెండింగ్ జీతాలు అన్నింటిని వెంటనే వ్యక్తిగత ఖాతాలలో జమ చేయాలని,రెగ్యులర్ ఉపాధ్యాయులతో సమానంగా అన్ని రకాల సెలవులు వర్తింపజేయాలని, హెల్త్ కార్డులు మంజూరు చేయాలని ,మరణించిన సిఆర్టి లకు 20 లక్షల ఎక్స్గ్రేషియా ఇచ్చి వారి కుటుంబం నుండి ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, వారి సర్వీసుకు వెయిటేజీ ఇవ్వాలని వారు కోరారు.ఈ ధర్నాలో జిల్లాలోని ఎస్.ఎస్.ఏ ఉద్యోగులు, ట్రైబల్ వెల్ఫేర్ సి.ఆర్.టిలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ జిల్లా కౌన్సిలర్ డి.చెన్నారావు, డి. సుధాకర్, ఎస్ఎస్ఏ ఉద్యోగులు , సిఆర్టి లు ఆనంద్, పార్వతి, భాస్కరరావు, లక్ష్మినర్సు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మాయిలు ఆత్మ రక్షణలో ఆరితేరాలి - హెచ్ఎం శ్రీనివాస్



**టేకులపల్లి,డిసెంబర్ 24,ప్రజాజ్యోతి :**

మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఆత్మరక్షణ కార్యక్రమం హెచ్ఎం శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో బాలికలను వేధింపులకు గురవుతున్నందున సర్కార్ పాఠశాలలలో బాలికలకు ఆత్మ రక్షణ విద్యపై ఆత్మరక్షణలో ఆరితే రాలని భావించి శిక్షణ అవసరమని ప్రభుత్వ పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వం ఒక మంచి నిర్ణయం తీసుకుందని తెలిపారు. శిక్షణ క్లాసులపై బాలికలు శ్రద్ధ పెట్టాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్ మొగిలి ఉపాధ్యాయులు భారతి, పుష్పా వతి, పిడి శేఖర్ ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి

### ప్రతి నెల ఒకటో తేదీలోపు వేతనాల చెల్లించాలి

### ఎమ్మెల్యేకు టిపిటిఎస్ నాయకులు వినతి పత్రం అందజేత



**టేకులపల్లి, డిసెంబర్ 24,ప్రజాజ్యోతి :**

టేకులపల్లి మండలంలోని కోయగూడెం గ్రామంలో ఎమ్మెల్యే నివాసంలో మంగళవారం టిపిటిఎస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి గిరిజన ఆశ్రమ పాఠశాల కాంటాక్ట్ ఉపాధ్యాయ సమస్యలపై వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంట్రాక్ట్ ఉపాధ్యాయ ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం, 60 సంవత్సరాల ఉద్యోగ భద్రతలో మహిళలకు మెటర్నటి సెలవులు, ప్రతి నెల ఒకటవ తారీఖున వేతనాలు చెల్లించే విధంగా కృషి చేయాలని, విధులలో మరణించిన, ప్రమాదంవస్తు మరణించిన వారికి 20 లక్షలు ఎక్స్ప్రేషన్, కుటుంబంలోని ఒకరికి ఉద్యోగం ఇవన్నీ, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రికి ఆశ్రమ పాఠశాల కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యల విన్నవించి పరిష్కరించే దిశగా తీసుకువెళ్లాలని వారిని కోరారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎస్ హరిలాల్ నాయక్, వ్యాయామ ఉపాధ్యాయ నాయకులు కసనాన్నయ్య, భూక్య లక్ష్మణ్, భూక్య మంగీలాల్ నాయక్, రాందాస్ , ఈరన్న, గన్న తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

### సిఐటియు జిల్లా కార్యదర్శి ఏ జె రమేష్

### డిసెంబర్ 27,28 లలో జరిగే టోకెన్ సమ్మెకు నోటీసులు



**భద్రాచలం టౌన్, డిసెంబర్ 24(ప్రజాజ్యోతి )**

ఎంతో కాలంగా పంచాయతీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలి అని సిఐటియు జిల్లా కార్యదర్శి ఏ జె రమేష్ అన్నారు. డిసెంబర్ 27,28 లలో జరిగే టోకెన్ సమ్మె నోటీసుని భద్రాచలం పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస రావుకి అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఎంతోకాలంగా పంచాయతీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కొరకు కార్మికులందరూ ఒక తాటిపైకి వచ్చి ఉద్యమానికి సిద్ధం కావాలి అని పిలుపునిచ్చారు. సిఐటియు భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 27 28 తేదీలలో నిర్వహించనున్న టోకెన్ సమ్మె నోటీసుని పంచాయతీ కార్యదర్శికి అందించారు. గ్రామ పంచాయతీ కార్మికులకు వేతనాలు పెంచాలని, మల్టి పర్పస్ విధానం రద్దు చేయాలని తదితర డిమాండ్ల సాధనకు గత సంవత్సర కాలంగా గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలపై ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లామని అన్నారు. అనేక సార్లు సమస్యలను పరిష్కరించాలని పదే పదే వినతి పత్రాలు ఇచ్చినా,దశల వారీగా ఆందోళనలు చేసినా ప్రభుత్వ పెద్దలు స్పందించలేదని ఆరోపించారు.ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలోలో కార్మికులకు 18 వేల రూపాయలు ఇస్తామని,ఉద్యోగ భద్రత కల్పిస్తామని,మల్టి పర్పస్ విధానం రద్దు చేస్తామని ఇచ్చిన హామీలను రేవంత్ రెడ్డి విస్మరించారని దుయ్యబట్టారు . ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల అమలుకై డిసెంబర్ 17 వ తేదీన అసెంబ్లీ సమావేశాల సందర్భంగా చలో హైద్రాబాద్ కార్యక్రమం నిర్వహించగా,ప్రభుత్వం అనుమతి ఇచ్చినట్లే ఇచ్చి,వెంటనే అనుమతిని రద్దు చేసారని అన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడికక్కడ అక్రమ అరెస్టులు చేశారని,గృహ నిర్భంధం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. పంచాయతీ కార్మికులు ఐక్యంగా ప్రభుత్వ నిర్బంధాన్ని సైతం ఎదిరించి వేలాది మంది కార్మికులతో చలో హైద్రాబాద్ కార్యక్రమం విజయవంతం చేశామని గుర్తు చేశారు. ఇన్ని ఉద్యమాలు చేసిన ప్రభుత్వం స్పందించకపోవడంతో డిసెంబర్ 27,28 తేదీలలో రెండు రోజుల పాటు టోకెన్ సమ్మె కు రాష్ట్ర వ్యాప్తంగా జేఏసీ పిలుపునిచ్చారని అన్నారు.టోకెన్ సమ్మె తోనైనా ప్రభుత్వం స్పందించాలని, లేని యెడల జనవరి 5 వ తేదీ తర్వాత నిరవధిక సమ్మెకి దిగుతామని హెచ్చరించారు. .ఈ కార్యక్రమం లో సిఐటియు పట్టణ కన్వీనర్ యం.బీ నర్సారెడ్డి,ఉపాధ్యక్షులు బండారు శరత్ బాబు,గ్రామ పంచాయతీ కార్మికుల యూనియన్ నాయకులు కాపుల రవి,చెన్నకేశవలు, తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే



**ఇల్లందు, డిసెంబర్ 24, ప్రజాజ్యోతి:** ఇల్లందు నియోజకవర్గ క్రిస్టియన్ సోదరి, సోదరులకు మంగళవారం ఎమ్మెల్యే కోరం కనకయ్య క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. క్రిస్టియన్ లు సుఖ సంతోషాలతో క్రిస్మస్ పండుగ జరుపుకోవాలని ఆకాంక్షించారు.

## క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే



**ఇల్లందు, డిసెంబర్ 24, ప్రజాజ్యోతి:** ఇల్లందు నియోజకవర్గ క్రిస్టియన్ లకు మంగళవారం మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. దయామయుడు గాను, కరుణామయుడు గాను ఆరాధన అందుకునే గొప్ప దైవం క్రీస్తు యేసు అని ఏసుక్రీస్తు పుట్టిన రోజునే ప్రపంచ వ్యాప్తంగా క్రిస్మస్ పండుగ జరుపుకొని ఎంతో పవిత్రంగా భావిస్తారన్నారు. క్రీస్తు యేసు చూపిన మార్గంలో పయనించే ప్రేమ, కరుణ, త్యాగం, శాంతి వంటి లక్షణాలను అలవర్చుకొని సన్మార్గంలో పయనించాలని సూచించారు.

## క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన -సిఐ




**టేకులపల్లి, డిసెంబర్ 24, ప్రజాజ్యోతి:** మండలంలోని క్రిస్టియన్ సోదరి, సోదరులకు మంగళవారం టేకులపల్లి సీఐ తాటిపాముల సురేష్ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. క్రిస్టియన్ కుటుంబ సభ్యులు సుఖ సంతోషాలతో క్రిస్మస్ పండుగ జరుపుకోవాలని ఆకాంక్షించారు.

## చిన్నారిని ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే



**ములకలపల్లి, డిసెంబర్ 24, ప్రజాజ్యోతి:** మండల పరిధిలోని ముత్యాలంపాడు గ్రామంలో మంగళవారం జరిగిన తాటి లక్ష్మణ్, రాజమ్మ దంపతుల కుమార్తె లాస్య ఓణీల వేడుకకు మాజీ ఎమ్మెల్యేలు మెచ్చా నాగేశ్వరరావు, లు హాజరయ్యారు. చిన్నారి లాస్యకు అక్షింతలు వేసి ఆశీర్వదించారు. అనంతరం నూతన వస్త్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మోరంపూడి అప్పారావు, తాండ్ర బుచ్చిబాబు, బైటి రాజేష్, వాడే నాగరాజు, తాటి రాజారావు, కుంజా రాజారావు, కుంజా వెంకటేష్, కుంజా రాంబాబు, ఊకే రవి, గాదెగోని వెంకటేష్, తాటి ప్రవీణ్, పామర్తి గోపి, రవి, వసంత్లు పాల్గొన్నారు.

## భద్రాద్రి రామయ్యకు నిత్యకల్యాణం



**భద్రాచలం, డిసెంబర్ 24 (ప్రజాజ్యోతి):** భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో మంగళవారం సీతారాములకు అర్చకులు నిత్యకల్యాణం నిర్వహించారు. తెల్లవారుజామున స్వామివారికి సుప్రభాతసేవ, ఆరాధన, అరగింపు, సేవాకాలం, నిత్యహోమాలు, నిత్యబలిహరణం తదితర నిత్యపూజలు నిర్వహించారు. గాలిగోపురానికి అభిముఖంగా ఉన్న ఆంజనేయస్వామివారికి ఉదయం పంచామృతాభిషేకం చేసి త మలపాకులు, సింధూరంతో పూజలు చేశారు. స్వామివారి నిత్యకల్యాణ మూర్తులను బేడా మండపానికి తీసుకువచ్చి నిత్యకల్యాణం నిర్వహించారు. కళ్యాణంలో పాల్గొన్న జంటలకు ప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు.

# వినియోగదారుల హక్కులను కాపాడాలి : అదనపు కలెక్టర్






**కొత్తగూడెం కలెక్టరేట్, డిసెంబర్ 24 (ప్రజాజ్యోతి):** జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణుగోపాల్ మాట్లాడుతూ.. వినియోగదారుల హక్కులు కాపాడటానికి 1986వ సంవత్సరంలో అమల్లోకి వచ్చిందని అన్నారు. ఈ చట్టాన్ని 2019లో మార్పులు చేసి, వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టంగా రూపొందించారన్నారు. వినియోగదారులు రాయితీలు, ఉచిత ప్రకటనలను ఆన్లైన్లో చూసి మోసపోవద్దు అన్నారు. ఇలాంటి మోసాలను హ్యాకర్లు గుర్తించి దోచేస్తారని, పాస్వర్డ్లను సులువుగా పెట్టుకోవద్దని, ఓటీపీలను ఇతరులతో పంచుకోవద్దన్నారు. కొనుగోలు చేసిన వస్తువు తయారీ, చిరునామా, గడువు తేదీ మరియు కస్టమర్ కేర్ నెంబర్ ను సరి చూసుకోవాలన్నారు. కొనుగోలు చేసిన ప్రతి వస్తువుకు రసీదు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. డిజిటల్ పేమెంట్లు, క్యూఆర్ కోడ్ మరియు మొబైల్ యాప్ ద్వారా చెల్లింపులు వినియోగదారులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రైతులు విత్తనాలు, మందులు కొనేటప్పుడు బోగస్ కంపెనీల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. మోసానికి గురైతే వినియోగదారుల ఫోరంలో ఫిర్యాదు చేసి తమకు జరిగిన నష్టాన్ని తిరిగి పొందవచ్చు అని తెలిపారు. వినియోగదారులు తూకాలలో మోసపోవద్దని వస్తువు కొనుగోలు లో పాటించాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. వ్యాపారస్తులు ఉపయోగించే తూనికలు కొలతలు పరికరాలకు సకాలంలో ముద్ర వేయించుకొని లైసెన్స్ తీసుకోవాలని అన్నారు. ఫుడ్ సేఫ్టీ అధికారులు తరచుగా రెస్టారెంట్లను తనిఖీ చేయాలని ఆదేశించారు. వినియోగదారుల హక్కులను కాపాడేందుకు అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని, వినియోగదారుల యొక్క సమస్యలను వెంటనే పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖ అధికారి రుక్మిణి, పౌరసరపరాల శాఖ మేనేజర్ త్రినాథ్ బాబు, జిల్లా లీగల్ మెట్రాలజీ అధికారి మనోహర్, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి, మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్, వాలంటరీ ఆర్గనైజర్స్ జూలూరి రఘు రామాచారి, తెలంగాణ కన్స్యూమర్ సెయింట్ ఇన్ఫర్మేషన్ రైడ్స్ అవేర్నెస్ ఫోరం గుగులోతు బాలు, కన్స్యూమర్ రైట్స్ ఆర్గనైజేషన్ సభ్యులు మహమ్మద్ రియాజ్ మరియు తెలంగాణ కన్స్యూమర్ ఫోరం కొత్తగూడెం సభ్యులు ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే





**ఇల్లందు, డిసెంబర్ 24, ప్రజాజ్యోతి:** ఇల్లందు ప్రభుత్వ ఆసుపత్రిని మంగళవారం ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రికి వచ్చిన గర్భిణులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం కాపాడడమే లక్ష్యంగా పనిచేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. రోగులకు వైద్యసేవలు అందించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. రోగులకు ఎప్పుడు వైద్యులు అందుబాటులో ఉండాలని సూచించారు. అనంతరం డయాలసిస్ సెంటర్ ను తనిఖీ చేశారు. పరీక్షలు నిర్వహించే ల్యాబ్ ను పరిశీలించి, ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించారు. వైద్యులు రోగులకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. నియోజకవర్గ ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ ఆరోగ్యాన్ని రక్షించడంలో వెనకడుగు వేసే ప్రసక్తే లేదని, వారి ఆరోగ్యాన్ని కాపాడటమే లక్ష్యంగా పని చేయడం జరుగుతుందన్నారు. అనంతరం హాస్పిటల్ లో డెలివరీ అయిన ఐఎన్టియుసి నాయకుడు పడిదల నవీన్ పాప ప్రస్తుత పరిస్థితిని డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సూపరిండెంట్ డా. హర్షవర్ధన్, ఆర్ యంఓ డా. రామ్ నివాస్, నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు మడుగు సాంబమూర్తి, మండల రాము, కాకటి భార్గవ్, పడిదల నవీన్, నాయకులు బానోత్ శారద, ఉల్లింగ సతీష్, బక్కతట్ల వెంకన్న, పందిళ్ళ వెంకటేశ్వర్లు, రవి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పెరియార్ రామస్వామి 51 వ వర్ధంతి



**భద్రాచలం టౌన్, డిసెంబర్ 24 (ప్రజాజ్యోతి):** మనువాదుల గుండెల్లో తుపాకీ తూటా పెరియార్ అని ప్రముఖ హేతువాది డాక్టర్ భాను ప్రసాద్ అన్నారు. భద్రాచలం పట్టణం లోని బిఆర్ అంబేద్కర్ హాస్పిటల్ నందు మహాజన మహిళా సమైక్య ఆధ్వర్యంలో సాంఘిక విప్లవ నేత పెరియార్ రామస్వామి 51 వ వర్ధంతి సందర్భంగా పెరియార్ చిత్రపటానికి నివాళి అర్పించారు . ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, అగ్రవర్ణ ప్రజలకు స్త్రీ లకు గౌరవం లేకుండా కులం, మతం పేరుతో ఏళ్ల నుంచి అసమానతలకు కారణమైన మనువాద వ్యవస్థపై ఆత్మగౌరవ పోరాటం చేసిన వ్యక్తి పెరియార్ రామస్వామి అన్నారు. సమాజాన్ని కులాల పేరుతో విడదీసి, ఆత్మగౌరవం లేకుండా అవమాన పరిచిన మనువాదుల గుండెల్లో తుపాకీ తూటగా మారిన గొప్ప సంఘసంస్కర్త పెరియార్ రామస్వామి అని కొనియాడారు. పేదలకు ఆత్మగౌరవం దక్కినప్పుడే సమాజంలో అసమానతలు తొలగి అందరికీ సమాన హక్కులు ఉంటాయని చెప్పిన పెరియార్ రామస్వామి నేటి సమాజానికి ఆదర్శం అన్నారు. ప్రతీ ఒక్కరు పెరియార్ మార్గంలో నడిచి ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహాజన మహిళా సమైక్య జిల్లా అధ్యక్షులు మేకల లత, ఉపాధ్యక్షురాలు కొచ్చర్ల కుమారి, కార్యదర్శి కొప్పుల నాగమణి, కోట ప్రశాంతి, రమణమ్మ, ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా సీనియర్ నాయకులు అలవాల రాజా పెరియార్, కొప్పుల తిరుపతి, భద్రాచలం పట్టణ ఎంఎస్పి ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కొమ్మగిరి వెంకటేశ్వర్లు, కొవ్వాల రవి, మేడ్చెర్ల లక్ష్మణ్, అంబోజి రత్నం, తదితరులు పాల్గొన్నారు

# రైతుల సంక్షేమానికే ముఖ్యమంత్రి పెద్దపీట - కొత్వాల





**పాల్వంచ,డిసెంబర్24 (ప్రజాజ్యోతి):**

రైతుల సంక్షేమానికే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెద్ద పీట వేస్తున్నారని రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్, డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు,ఖమ్మం జిల్లా పరిధిలోని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డులో డిసిఎంఎస్ద్వారానిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం కొత్వాల సందర్శించారు. రైతులు తీసుకువచ్చిన ధాన్యం లోని తేమ శాతాన్ని, తూకం, తూర్పారపట్టే విధానాలను పరిశీలించారు,తుఫాన్ దృష్ట్యా రైతులు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి సూచనలు చేశారు,మార్కెట్ యార్డు చైర్మన్ వెన్నెపూసల సీతారాములు తో పాటు పాలక వర్గం సభ్యులతో మాట్లాడారు,ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ రైతుల శ్రేయస్సే ధ్యేయంగా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పాలనసాగిస్తున్నదన్నారు. ఒకే దఫా 2లక్షల రుణ మాఫీకి రాష్ట్ర వ్యాప్తంగా 25వేల కోట్ల రుణమాఫీ చేసిందన్నారు,రైతులు పండించిన సన్న వరి ధాన్యానికి మద్దతు ధరతో పాటు క్వింటాలుకు 500రూ"లు ఇస్తున్నదన్నారు. త్వరలోనే రైతు భరోసా కార్యక్రమాన్ని చేపట్టబోతున్నదన్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని కొత్వాల అన్నారు,కొత్వాలను సన్మానించిన నేలకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్నేలకొండపల్లి మార్కెట్ యార్డు ను సందర్శించిన కొత్వాల ను ఎ. ఎం. సి చైర్మన్ వెన్నెపూసల సీతారాములు శాలువాతోసన్మానించారు,ఈ కార్యక్రమంలో నెలకొండపల్లిఎ.ఎం.సిచైర్మన్వెన్నెపూసలసీతారాములు, కార్యదర్శి ఎన్. నాగేశ్వరి,డిసిఎంఎస్ డైరెక్టర్, మైనంపల్లి సొసైటీ చైర్మన్ నాగుబంటి శ్రీనివాసరావు,డిసిఎంఎస్ బిజినెస్ మేనేజర్ కె. సందీప్, రాంచంద్రాపురం సొసైటీ చైర్మన్ గుడవెల్లి రాంబ్రహ్మం,బోదులబండ సొసైటీచైర్మన్అనంతకాశయ్యతదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సభ తీర్మానం ద్వారా డబల్ బెడ్ రూమ్ ఇల్లు కేటాయింపులు జరపాలి

## కేటాయింపులు పై హైకోర్టులో ఫిర్యాదు చేసిన పూనెం ప్రదీప్ కుమార్



**భద్రాచలం టౌన్, డిసెంబర్24(ప్రజాజ్యోతి ):**

భద్రాచలం పట్టణంలో డబల్ బెడ్ రూమ్ ఇండ్లు గ్రామ సభ తీర్మానం ద్వారా కేటాయింపులు జరపాలి అని హైకోర్టులో పూనెం ప్రదీప్ కుమార్ ఫిర్యాదు చేశారు.ఈ పిర్యాదు పై సోమవారం ఉదయం హైకోర్టులో వాదనలు జరిగాయి. ప్రముఖ సీనియర్ హైకోర్టు న్యాయవాది పివి కృష్ణమాచారి తన వాదనలు వినిపించారు. గతంలోనే డబల్ బెడ్ రూమ్ ఇండ్లకు సంబంధించి లబ్ధిదారుల ఎంపిక జరిగిందని, ఆ లిస్టును కాదని మళ్లీ కొత్తగా లిస్టు తయారుచేసి గ్రామసభ నిర్వహించకుండా లబ్ధిదారుల ఎంపిక జరిగిందని ఇది చట్ట విరుద్ధమని, దీనివలన గిరిజనులు ఇబ్బందులు పడుతున్నారని ఆయన హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సి వి భాస్కర్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు.వాదనలు విన్నన్యాయమూర్తి డబుల్ బెడ్ రూమ్ పథకంలో లబ్ధిదారులను పిసా చట్టం ప్రకారం గ్రామ సభ తీర్మానం ద్వారా కేటాయింపులు జరపాలని అందులో రిట్ పిటిషనర్లకు కూడా అవకాశం కల్పించాలని ప్రభుత్వాధికారులు జిల్లా కలెక్టర్, తహసిల్దార్, గ్రామపంచాయతీ అధికారులకు తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. భద్రాచలం పట్టణంలో రెండవ విడతగా ప్రభుత్వం 250ఇండ్లు కేటాయించగా 150డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టడం పూర్తయింది. అందుకుగాను 2023వ సంవత్సరంలో లబ్ధిదారులనుండి దరఖాస్తులు స్వీకరించి భద్రాచలం తహసిల్దార్, రెవెన్యూ సిబ్బంది పలుమార్లు విచారణ చేసి 150మంది లబ్ధిదారులను ఫైనల్ లిస్ట్ తయారుచేసి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ వారికి నివేదించడం జరిగింది. తహసిల్దార్ భద్రాచలం ప్రొసీడింగ్స్ RC no. C/124/2023. Dt 05-06-2023 ను అమలు చేయ కపోవడం ద్వారా తమకు అన్యాయం జరిగిందంటూ రిట్ పిటిషనర్స్ పూనెం ప్రదీప్ కుమార్, బచ్చల మల్లేశ్వరరావు, పాతులూరి కవిత, పసుపులేటి చాముండేశ్వరి, సున్నం మంజుల ఇంకా 145 మంది లబ్ధిదారులను కలిపి ఎంపిక చేసినప్పటికీ వారికి ఇండ్లు కేటాయించకుండా సుమారు సంవత్సరనర రోజుల నుండి ఎప్పటికప్పుడు మీ డబల్ బెడ్ రూమ్ ఇండ్లు మీకు ఇస్తామని చెబుతూ రాజకీయ ఒత్తిడిల వలన మొదట ఎంపిక చేసిన లబ్ధిదారులకు ఇండ్లు ఇవ్వలేదు. రాజకీయ స్వార్థంతో మరల కొత్త లబ్ధిదారులను ఎంపిక చేసి రహస్యంగా వారికి ఇండ్లను అప్పజెప్పే పనిలో అధికారులు ప్రయత్నిస్తుండగా సదరు రిట్ పిటిషన్ దారులు పూనెం ప్రదీప్ కుమార్ ఇతరులు హైకోర్టును ఆశ్రయించి WP No 35983/2024 ను దాఖలు చేయగా తెలంగాణ రాష్ట్ర గౌరవ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సి వి భాస్కర్ రెడ్డి బెంచ్ ముందు విచారణకు రావడం జరిగింది. న్యాయమూర్తి పిటిషనర్ల వాదనతో పాటు ప్రభుత్వ తరపు గవర్నమెంట్ ప్లీడర్ (జిపి రెవిన్యూ) వాదనలు విని మొదట ఎంపిక చేసిన లబ్ధిదారులకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వకుండా మరో కారణంతో గ్రామ సభ నిర్వహించకుండా మరల లబ్ధిదారులను ఎలా ఎంపిక చేస్తారని, పిసా గ్రామ సభ నిర్వహించి గ్రామసభ మెజార్టీ తీర్మానం ద్వారా అర్హులైన లబ్ధిదారులకు ఇండ్లు కేటాయించాలని, చట్ట పరిధిలో చేయాల్సిన పనిని ఇష్టం వచ్చినట్లు చేయడం కుదరదని తెలిపారు. ప్రభుత్వ న్యాయవాది మాట్లాడుతూ (జిపి రెవెన్యూ) గోదావరి వరద బాధితులకు, కరకట్ట నిర్వాసితులకు ఇండ్లు కేటాయించడం జరుగుతుందని తెలపగా దానికి న్యాయమూర్తి స్పందిస్తూ గత సంవత్సరం ఎంపిక చేసిన లబ్ధిదారులకు ఇవ్వకుండా ఇప్పటికిప్పుడు వీరికి ఎలా ఇస్తారని ఆయన అన్నారు. దానికి దీనికి సంబంధం లేదని తెలిపారు. పిటిషనర్లు తమ అభ్యర్థనను గ్రామ సభ ఏర్పాటు చేసినప్పుడు సమర్పించాలని, పిటిషనర్ల అభ్యర్థనను పరిగణలోనికి తీసుకొని పరిశీలించి మూడు నెలల లోపు తగిన కేటాయింపులు చేయాలని న్యాయమూర్తి ఆదేశించినట్లు హైకోర్టు న్యాయవాది పీవీ కృష్ణమాచారి తెలిపారు.



# త్రివేణి పాఠశాలలో సెమి క్రిస్మస్ వేడుకలు




**పాల్వంచ,డిసెంబర్24 (ప్రజాజ్యోతి):**

పాల్వంచ లో త్రివేణి పాఠశాలలో జరుపుకున్న సెమి క్రిస్మస్ వేడుకలు, స్థానిక పాల్వంచ పట్టణం లోని దమ్మపేట సెంటర్లో గల త్రివేణి పాఠశాలలో సెమి క్రిస్మస్ వేడుకలు అంబరాన్నంటాయి, ముందుగా పాఠశాల ప్రాంగణాన్ని అంతా విద్యుత్ దీపాల వెలుగుల్లో దేదీవ్యమానంగా తయారుచేసారు. పాఠశాల ప్రిన్సిపల్ జి నేతాజీ ఆధ్వర్యంలో పాఠశాల ఉపాధ్యాయుల సమూహము తమదైన శైలిలోని ఆ యేసునాధున్ని స్తుతిం చారు, విద్యార్థులకు ఆయనలోని సుగుణాలను అర్థమయ్యేలా వివరించారు, తరువాత పాఠశాలలోని చిన్నారి బాలబాలికలు విచిత్ర వేషధారణలో భాగం అయినటువంటి శాంతాక్లాజ్ మరియు దేవదూతల వేషాల్లో అందరిని అలరించి మిఠాయిలు పంచి పెట్టారు, ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి, సి.ర్.ఓ. కాట్రగడ్డ మురళి కృష్ణ పాఠశాలలోని ఉపాధ్యాయులకు, విద్యార్థులకు ఇతర బోధనేతర సిబ్బంది కి క్రిస్మస్ పండగ శుబాకాంక్షలను తెలియజేయగా, ఈ కార్యక్రమంలో కిడ్స్ ఇంచార్జ్ జి. కవిత, క్యాంపస్ ఇంచార్జ్ సురేష్ గారు మరియు పాఠశాలలోని విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పాత పాల్వంచ అయ్యప్పస్వామి మహాపడిపూజలో పాల్గొన్న-కొత్వాల



**పాల్వంచ,డిసెంబర్24(ప్రజాజ్యోతి ):**

పాత పాల్వంచలో సోమవారం రాత్రి నిర్వహించిన అయ్యప్పస్వామి మహాపడిపూజలో రాష్ట్రమార్కెఫెడ్ డైరెక్టర్, డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని, పూజలు చేసారు,పాత పాల్వంచలోని రజక సంఘం ఆధ్వర్యంలో 30 మంది స్వాములు నిర్వహించిన పడిపూజల్లో భజనా కార్యక్రమాలు జరిగాయి,పాల్వంచ పట్టణానికి చెందిన స్వాములు, మహిళలు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు,అయ్యప్పస్వామి దేవాలయం పూజారి బృందావనం నరసింహమూర్తి అభిషేకాలు, పూజలు చేశారు,ఈ సందర్భంగా కొత్వాలతోపాటు, దేవస్థానం ట్రస్ట్ సభ్యులను, గురుస్వాములను సన్మానించారు,ఈ కార్యక్రమాల్లో నిర్వాహకులు ముదిగొండ వెంకన్న,అమరాబాదుల సీతయ్య, నల్లగట్ల నవీన్,కొమర్రాజు బ్రహ్మం,దేవాలయం ట్రస్ట్ సభ్యులు మేడిద సంతోష్ గౌడ్,బందెల శ్రీనివాస్, కనగాల రాంబాబు,మిరియాల కమలాకర్, బండి లక్ష్మణ్,తదితరులు పాల్గొన్నారు.

# క్రిస్టియన్ సోదరులకు క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలిపిన- కొత్వాల



**పాల్వంచ,డిసెంబర్24(ప్రజాజ్యోతి ):**

ఉమ్మడి ఖమ్మం-భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలలోని క్రిస్టియన్ సోదరులకు రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలిపారు,మంగళవారం పాత పాల్వంచలోని కొత్వాల స్వగృహానికి వచ్చిన ఈ ఆర్సీఎం చర్చి ఫాదర్ విజయరావు, చర్చి నిర్వాహకులు ఆయనకు క్రిస్టమస్ గిఫ్ట్ ఇచ్చారు,అనంతరం కొత్వాల ఆరోగ్యమాత చర్చికి వెల్లి ఫాదర్ విజయరావు ను శాలువాతో సన్మానించారు,ఈ సందర్భంగా వారికి కొత్వాల క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలిపారు,ఈ కార్యక్రమాల్లో రీసీఎం చర్చి సిస్టర్ మరియా, నిర్వాహకులు చిన్నప్ప, గుర్రం రవి, బొజ్జ రమేష్, ప్రకాష్, జాబి, థామస్,తదితరులు పాల్గొన్నారు.

# సమ్మె నోటీసు అందించిన పంచాయతీ కార్మికులు

**ములకలపల్లి, డిసెంబర్24, ప్రజాజ్యోతి:**

గ్రామపంచాయతీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్(జేఏసీ) నాయకులు మంగళవారం ములకలపల్లి ఎంపీడీవో రేవతికి సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ మండల అధ్యక్షుడు సిక్కుల శ్రీనివాసరావు మాట్లాడుతూ పంచాయతీ కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని, కార్మికులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ వినతిపత్రం అందజేశారు. ఈనెల 27, 28 తేదీల్లో జరగనున్న పంచాయతీ కార్మికుల టోకెన్ సమ్మెకు అనుమతి కావాలని సమ్మె నోటీసు అందజేసినట్లు తెలిపారు. ఈ రెండు రోజులు కార్మికులు విధులు బహిష్కరించి టోకెన్"సమ్మెలో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు గంటా శ్రీనివాసరావు, రుక్మధరావు, మేకల రమేష్, ఎం. రాజు, కొక్కెరగడ్డ సతీష్, కృష్ణ, జి.ప్రసాద్, కె.నాగరాజ్, పి.వెంకటేశ్వరరావు, పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.



## సమస్యలు పరిష్కరించాలని సమగ్ర శిక్ష ఉద్యోగుల వినూత్న నిరసన

### –భద్రాద్రి రామయ్యను దర్శించి వినతిపత్రం అందజేత



**భద్రాచలం, డిసెంబర్ 24 (ప్రజాజ్యోతి ):** సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో గత 15 రోజులుగా చేస్తున్న రిలే నిరాహారదీక్షల్లో భాగంగా మంగళవారం వినూత్న కార్యక్రమం చేపట్టారు. తొలుత ఉద్యోగులందరూ పట్టణంలో మహా ర్యాలీ నిర్వహించి అనంతరం భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని దర్శించి అనంతరం స్వామివారికి సమస్యలతో కూడిన వినతిపత్రం ఇచ్చి వినూత్న నిరసన తెలిపారు. సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లపై ముఖ్యమంత్రి కరుణించి వెంటనే మాకు రెగ్యులర్ చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, ఆరోగ్య భద్రత కల్పించాలని, మరణించిన కుటుంబాలకు రూ.25లక్షలు చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మోహన్ చందు, మహిళా అధ్యక్షురాలు ఎం.తులసి, కార్యనిర్వాహక అధ్యక్షులు సిద్దయ్య, సలహాదారులు వనమా సురేష్, కవిత, పార్వతి, రామారావు, విజయ్, గోపి, అర్జున్, ఉద్యోగులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.


## పాండురంగాపురం తండాలో పెసా చట్ట గ్రామసభ



**పాల్వంచ(రూరల్),డిసెంబర్ 24(ప్రజా జ్యోతి ):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచ మండలం,పాండురంగాపురం తండా గ్రామపంచాయతీలో, పెసా చట్ట గ్రామసభ నిర్వహించడం జరిగింది,ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి కాళి ఆధ్వర్యంలో జరిగింది,ఈ కార్యక్రమంకు అతిధిగా హాజరైన రమేష్ రాథోడ్ మాట్లాడుతూ చట్టాలు ఎన్ని ఉన్నా అమలు చేసే అధికారి సక్రమంగా అమలు జరిపినప్పుడే అ చట్టానికి ఉన్నాలక్ష్యం నెరవేరుతుంది అనీ,బడుగులకోసం,ఆర్థికంగా,సామాజికంగా వెనుకబడిన 5వ షెడ్యూల్డ్ ఏరియాలో పంచాయతీలు (షెడ్యూల్డ్ ప్రాంతాలకు పొడిగింపు చట్టం1996(పెసా యాక్ట్ )అమలులో వచ్చిన చట్టం,చేసిన చట్టాలను అవగాహనా చేసుకోవాలని,వాటికోసం ఇలాంటి గ్రామసభ ద్వారా అవగాహనా చేసుకోవాలని కోరారు,గ్రామసభ తీర్మానం,గిరిజన ఆచారాలు, సంప్రదాయం,చట్టాలు కాపాడుకుందాం అనీ, పిల్లలను ఉన్నత చదువు వైపు వెళ్లేలా చొరవ చూపాలని కోరారు,ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి కాళి మాట్లాడుతూ ప్రభుత్వం కల్పించే ప్రతి పోగ్రామ్ మీ ముందుకు తీసుకోని వస్తానని, అలాగే అన్నీ చట్టాల పట్లా కనీస అవగాహనా కల్గి ఉండాలని కోరారు,ఈ కార్యక్రమం లో బానోతు మంగ్య,గుగులోత్ కిషన్ రాజేంద్రప్రసాద్, గ్రామపంచాయతీ పెసా మొబిలైజర్ ఇస్లావత్ లాలు పాల్గోన్నారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు

### విద్యుత్ లైట్లతో సుందరంగా ముస్తాబైన చర్చీలు



**టేకులపల్లి, డిసెంబర్ 24, ప్రజాజ్యోతి** టేకులపల్లి మండలంలో క్రిస్మస్ సందడి నెలకొంది. ఏసుక్రీస్తు జన్మదిన వేడుకలు ప్రపంచ వ్యాప్తంగా ఘనంగా ప్రార ంభ మయ్యాయి. సులానగర్ ఆర్.సి.యం చర్చ్‌లు విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా, ముస్తాబు అయ్యాయి.క్రిస్మస్ సందర్భంగా చర్చిలలో మంగళ వారం అర్ధరాత్రి నుంచే ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. క్రిస్మస్ సందర్భంగా గ్రామాల్లో క్రైస్తవ కుటుంబాల్లో బంధుమిత్రుల రాకలతో సందడి వాతావరణం నెలకొంది. పిల్లలు శాంతక్లాజ్ వేషాధారణలో ఆకట్టుకున్నారు.

# బిసిల అస్థిత్వం కోసం పోరాడండి..






### రాజ్యాధికార సాధనకై ఉద్యమించండి..

### బిసి కులాల ఐక్య వేదిక వ్యవస్థాపకులు చిరంజీవులు

**కొత్తగూడెం / డిసెంబర్ 24, (ప్రజాజ్యోతి )** వారి వారి స్వార్థం కోసం అగ్రకులాల వారు బిసిలను అన్ని రంగాలలో అణగదొక్కుతున్నారని ఇక అలాంటి దోరణి చెల్లబోదని , బిసీల అస్థిత్వం కోసం పోరాడే సమయం ఆసన్నమైందని, బిసిలు అందరు ఏకమై రాజ్యాధికార సాధనకై ఉద్యమించాలని, బిసి కులాల ఐక్య వేదిక వ్యవస్థాపకులు, రిటైర్డ్ ఐఎ ఎస్ అధికారి చిరంజీవులు పిలుపునిచ్చారు.మంగళవారం జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలోని బిసి కులాల ఐక్య వేదిక చైతన్యసదస్సుకు ముఖ్యఅతిధిగా హాజరై బిసి కార్యాలయం ప్రారంభించి అనంతరం మాట్లాడారు. సామాజిక , ఆర్థిక, రాజకీయ అసమానతలకు బిసిల ఐక్యతను దెబ్బతీస్తూ వారి స్వలాభం కోసం అగ్ర కులాల పెద్దలు రాజ్యాధికారాన్ని చేజిక్కించుకుని 77 సంవత్సరాలుగా తీరని అన్యాయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అటు రాజకీయంగా,రాజ్యాంగ బద్దంగా 60 శాతం కలిగిన బిసిలు ఏకమైతే పెత్తందారి వ్యవస్థను కూకటి వేళ్లతో రూపుమాపవచ్చని పిలుపునిచ్చారు. ఈ సారి జరిగే ఎన్నికల్లో అగ్ర కులాల పెద్దలు ఎవరైనా సరే రాజ్యాధికారన్ని వారి చేతికి అప్పగించవద్దని, అవసరమైతే వార్డు మెంబర్ స్థాయి నుంచి నియోజకవర్గ ఎమ్మెల్యే , పార్లమెంట్ ఎంపి వరకు బిసి నాయకులకే రాజ్యాధికారం దక్కే విధంగా బిసిలు అందరు ఏకంగా ముందుకు కదలాలని పిలుపునిచ్చారు. ఎన్నో ప్రభుత్వాలు మారుతున్నప్పటికీ బిసి ఓట్లతో నెగ్గిన అగ్రకుల నాయకులు బిసిలకు తీరని అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు.ప్రధానంగా చట్టసభలో రాజకీయ రాజ్యాధికారం పార్లమెంట్లో బిసిల వాటాను పెంచేందుకు పాలన ప్రభుత్వం తప్పకుండా కుల గణన శ్రీకారం చుట్టాలని అన్నారు. తద్వారా పారిశ్రామికంగా విద్యా , ఉద్యోగ అవకాశాల్లో బిసిలకు చోటు కల్పించబడతాయని ఆర్థిక అసమానతల నుంచి అభివృద్ధి సాధనే వైపు బిసిలు పయనిస్తారని పిలుపునిచ్చారు. 10 శాతం ఉన్న అగ్రకులాలకు 10 శాతరం రిజర్వేషన్లు కల్పిస్తూ , ఎస్ సి, ఎస్ టిలు 12 శాతం ఉన్నవారికి కూడా 12 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ 60 శాతంగా ఉన్న బిసిలకు సైతం కేవలం 32 శాతం రిజర్వేషన్ వెనుక కుట్ర దాగి ఉందని విమర్శించారు. ఇంతకాలం బిసిలలో రాజ్యాధికారాన్ని రాజకీయ చైతన్యం దక్కించుకునేందుకు దశల వారీగా ఏళ్ల తరబడి పోరాటం చేస్తున్నామని, ఇక ఉపేక్షించేది లేదని , కోట్లాడి తెచ్చుకోవడమే తద్యమని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిసి నాయకులు సూర్యారావు, మల్లెల రామనాథం, సాంబయ్య , పెడికల రాజు, యాదాద్రి , నాగమణి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవడడంలో సింగరేణి భేష్

### ఈ ఆర్ పి, ఎస్ ఏపిఎ(ఇండియా), ఎస్ ఏపిహ్-హెచ్ ఆర్, ఐటీు సిబ్బంది ని అభినంధించిన డైరక్టర్ (ఈ&ఎం) & ఆపరేషన్స్



**కొత్తగూడెం సింగరేణి / డిసెంబర్ 24, (ప్రజాజ్యోతి )** సింగరేణి సంస్థలో ప్రస్తుతం వినియోగిస్తున్న కంప్యూటర్ అనువర్తనం (అప్లికేషన్) ఎస్ ఏపిజ ఈ ఆర్ పి స్థానంలో నూతన ప్లాట్ఫామ్ ఎస్4 హాన వర్షన్ కు అనుకున్న సమయం కంటే ముందుగా విజయవంతముగా ఉన్నతీకరణ చేసినందున మంగళ వారం సింగరేణి ప్రధాన కార్యాలయము లో డైరక్టర్(ఈ&ఎం) & ఆపరేషన్స్ డి.సత్యనారాయణ రావు డైరక్టర్(ఈ&ఎం) ఛాంబర్ లో ఈ ఆర్ పి,ఎస్ ఏపిం(ఇండియా ), ఎస్ ఏపియ-హెచ్ ఆర్, ఐటి సిబ్బందిని అభినందించారు. ఈ సంధర్భముగా ఆయన మాట్లాడుతూ సింగరేణి సంస్థ దేశం లోనే అభివృద్ధి లో బొగ్గు ఉత్పత్తి , రవాణా లో నే కాకుండా విద్యుతుత్పత్తి లో థర్మల్ , సోలార్, ఇతర రంగాలలో అడుగిడి దేశంలోనే ప్రఖ్యాతి గాంచిందని తెలిపారు. ప్రపంచ వ్యాపార రంగం లో ఉన్న పోటీకి తగ్గట్టు సింగరేణి సంస్థను తీర్చిదిద్దడం లో ఎప్పటికప్పుడు మార్కెట్లో ఉన్న నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని అభివృద్ధి పథం లో పరిగెడుతున్నదని ఇందులో భాగంగా సంస్థ చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరాం,ఐ ఆర్ ఎస్ఆదేశానుసారం సింగరేణి లో ప్రస్తుతం ఉపయోగిస్తున్న ఎస్ ఏపిమ ఈ ఆర్ పి సాఫ్ట్ వేర్ స్థానంలో నూతన ప్లాట్ఫామ్ ఎస్4 హానకు ఉన్నతీకరణ చేసి సింగరేణి సంస్థని టెక్నాలజీ లో ముందు వరసలో ఉంచి, రోజు వారి వ్యాపార, వనరుల కార్యకలాపాలను మరింత సమర్ధవంతం చేయడానికి, కాగితపు రహిత సంస్థ గా తీర్చిదిద్దడానికి , మెరుగైన ఉత్పత్తి, రవాణా వ్యవస్థకొరకు ఉన్నతీకరణ చేశామని తెలిపారు. ఈ ఆర్ పి ప్రాజెక్ట్ మేనేజర్ బి.హర ప్రసాద్, జి ఎం(ఐటీ) జి.రామ్ కుమార్ రావుల సారధ్యం లో టీం సభ్యులందరూ ఈ నూతన సాంకేతికత ఉన్నతీకరణ పనులైన కోడింగ్, మోడిఫికేషన్స్ , ప్యాచెస్‌ను మూడంచెలలో టెస్టింగ్ చేసి సింగరేణి వ్యాప్తంగా ఉన్న వివిధ ఏరియాలు, డిపార్టుమెంట్ల ను సమన్వయ పరిచి, నూతన సాంకేతికత అప్గ్రేడ్ ను ప్రొడక్షన్ సర్వర్ కు అనుసంధానించుటకు 62 గంటల డౌన్ టైం ప్రణాళిక తో 20.12.2024 సాయంత్రం 5 గంటలకు మొదలు పెట్టి కేవలం 48 గంటల లోనే , 14 గంటల ముందుగానే ముగించి 22.12.2024 సాయంత్రం 5 గంటల లోపే పూర్తి చేశారని తెలిపారు. ఎస్ఎపి నూతన ప్లాట్ఫామ్ ఎస్4 హాన సాంకేతికను ఇచ్చిన కాల వ్యవధి లోనే ఎటువంటి లోపాలు లేకుండా సింగరేణి ఆవిర్భావ దినోత్సవ రోజున కానుకగా రిలీజ్ చేసి నందుకు, సంస్థ చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరాం, ఐ ఆర్ ఎస్, డైరక్టర్ (ఈ&ఎం) & ఆపరేషన్స్ డి.సత్యనారాయణ రావు, డైరక్టర్ (పి&పి) & పా జి .వేంకటేశ్వర రెడ్డి ఈ నూతన ప్లాట్ఫామ్ ఎస్4 హాన వర్షన్ ఉన్నతీకరణ కై కృషి చేసిన ఈ ఆర్ పి, ఎస్ ఏపిన(ఇండియా), ఎస్ ఏపిహ్-హెచ్ ఆర్, ఐటీ సిబ్బంది అందరిని అభినందించారు.

# ఘనంగా క్రాంతి విద్యాలయంలో ప్రీ క్రిస్మస్ వేడుకలు

**భద్రాచలం టౌన్, డిసెంబర్ 24 (ప్రజాజ్యోతి )**

భద్రాచలం పట్టణంలోని క్రాంతి విద్యాలయంలో ప్రీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా క్రాంతి విద్యాలయం కరస్పాండెంట్ సమత శ్రీనివాస్ మాట్లాడుతూ ఏసుప్రభు జీవితం అందరికీ ఆదర్శం అని,యేసుప్రభు చూపిన ప్రేమ, దయ, కరుణను అందరూ ఆదర్శంగా తీసుకోవాలని, దైవచింతనతో ఇతరులకు చేయూతనివ్వడమే ఏసుక్రీస్తు బోధనల పరమార్థం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రీ ప్రైమరీ చిన్నారులు శాంటా క్లాస్, దేవదూతల వంటి వివిధ వేషధారణలతో అలరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ సోమరౌతు శ్రీనివాసరావు, ప్రధానోపాధ్యాయురాలు ఐ. హేమ శిల్ప, అధ్యాపక, అధ్యాపకేతర బృందం విద్యార్థులు వారు తల్లిదండ్రులు పాల్గొన్నారు.






# అరుదైన అవార్డు గ్రహీత వెంకట రమేష్

## అభినందించిన కేఎల్ఆర్ విద్యాసంస్థల చైర్ పర్సన్ కె నాగమణి

**పాల్వంచ, డిసెంబర్ 24 (ప్రజాజ్యోతి ):**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ కేఎల్ఆర్ విద్యాసంస్థలలో పనిచేస్తున్న పి వెంకట రమేష్‌కు అత్యంత విద్యాసల హోదారుగా అవార్డుతో గౌరవింపబడ్డారు,ఆసియా టుడే మీడియా ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా ప్రతిష్టాత్మకమైన మోస్ట్ ఎడ్మిరడ్ అకాడమిక్ అడ్వైజర్ అవార్డు లభించింది,డిసెంబర్21.2024 న హైదరాబాదులోని తాజ్ డెక్కన్ లో జరిగిన ప్రైడ్ ఆఫ్ నేషనల్ అవార్డ్స్ 2024 వేడుకలో ఈ అవార్డును తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శ్రీ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా అందుకున్నాడు, ఈ యొక్క కార్యక్రమంలో బిజెపి తెలంగాణ అధ్యక్షుడు ఎంపీ బంగారు లక్ష్మణ్ మరియు పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్,రఘునందన్ రావు లు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. ఏ లెగసి ఆఫ్ ఎక్సెలెన్స్ ఇన్ అకాడమిక్ గైడెన్స్ గా పి వెంకట రమేష్ తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ లోని వివిధ ఇంజనీరింగ్ కళాశాలలో ఆదర్శప్రాయమైన సేవలను అందించారు,ఆసియా టుడే ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా ఈ గుర్తింపు. అతని అచంచలమైన నిబద్ధత అంకిత భావం మరియు అకాడమిక్ ల్యాండ్ స్కేప్ పై గణనీయమైన ప్రభావాన్ని గుర్తించి అకాడమిక్ ఎక్సలెన్స్ లో నిజమైన నాయకుడిగా అతనిని గౌరవించినది.ఈ సందర్భంగా కె.ఎల్.ఆర్ విద్యా సంస్థల చైర్పర్సన్ కె నాగమణి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.




## ఓపెన్ టెన్త్, ఇంటర్ 'తత్కాల్ అడ్మిషన్స్' కు దరఖాస్తుల ఆహ్వానం

**పాల్వంచ,డిసెంబర్ 24(ప్రజాజ్యోతి ):**



తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో 2025 ఏప్రిల్ /మే నెలలో నిర్వహించే వార్షిక పరీక్షలకు సంబంధించి అడ్మిషన్స్ పొందగోరే అభ్యర్థులు తత్కాల్ ద్వారా అడ్మిషన్స్ ను డిసెంబర్ 30వ తేదీ వరకు పొందవచ్చునని స్టార్ చిల్డ్రన్ హైస్కూల్ ఏ ఐ కోఆర్డినేటర్ జి భాస్కర్ రావు మంగళవారం నాడు ఒక ప్రకటనలో తెలియజేసినారు,ఈ విద్యా సంవత్సరమునకు ఇదే చివరి అవకాశమని, వార్షిక పరీక్షలకు కేవలం నాలుగు నెలల సమయం మాత్రమే ఉన్నదని, ఆసక్తిగల అభ్యర్థులు ఈ అవకాశమును సద్వినియోగం చేసుకోవాలని కోరినారు. గతంలో అడ్మిషన్స్ పొందిన వారికి ఆదివారము మరియు ఇతర సెలవు దినములలో తరగతులు నిర్వహించ బడుతున్నాయని,అభ్యర్థులు వాటిని సద్వినియోగం చేసుకొని ఉత్తీర్ణులు కావాలని కోరినారు,మరిన్ని వివరాలకు జి. భాస్కరరావు ఏ ఐ కోఆర్డినేటర్ ,స్టార్ చిల్డ్రన్ హైస్కూల్,9866806532సంప్రదించాలని తెలియజేసినారు.

## రైతు దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించన చైతన్య టెక్నో స్కూల్



**పాల్వంచ,డిసెంబర్24(ప్రజాజ్యోతి ):**

శ్రీ చైతన్య టెక్నో స్కూల్ కాంటాక్ట్స్ కాలనీ పాల్వంచ ప్రెస్ నోట్ పాల్వంచ పట్టణానికి చెందిన కాంట్రాక్ట్ కాలనీ నందుగల శ్రీ చైతన్య స్కూల్లో సోమవారం నాడు రైతు దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి,ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ రమ్య మేడం గారు రైతుల యొక్క గొప్పతనం గురించి విద్యార్థులకు వివరించి పాఠశాలకు విచ్చేసిన విద్యార్థులు రైతులను ఘనంగా సన్మానించారు అనంతరం నేషనల్ ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ నందు పాల్గొని ఆరవ తరగతికి చెందిన కె లోహిత బ్రాంచ్ మెడల్ కె ప్రణవి సిల్వర్ మెడల్ 5వ తరగతి చెందిన రష్మీ సిల్వర్ మెడల్ సాధించగా ప్రత్యేకంగా వారిని అభినందించడం జరిగింది సందర్భంగా క్రిస్టమస్ వేడుకలు కూడా ఘనంగా నిర్వహించబడ్డాయి,ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రతిపాదన రమ్య మేడం ఇంచార్జ్ నాగబాబు,ప్రైమరీ ఇన్చార్జ్ రేణుక, పిఈటి కోటేశ్వరరావు పూర్ణిమ, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొనడం జరిగింది.